www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 3 ఫిబ్రవరి 2024

5

రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పురపాలక సంఘ కమిషనర్‌గా బి.శ్రీనివాసులు బదిలీపై వచ్చారు. ఎన్నికల కమిషన్ అదేశాలతో జరిగిన బదిలీల్లో బి.శ్రీనివాసులు అద్దంకి మునిసిపాలిటీ నుంచి రామ చంద్రపురం పురపాలక సంఘం కార్యాలయానికి బదిలీ పై వచ్చారు. ఈ మేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన బడ్జెట్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసినకె శ్రీకాంత్ రెడ్డి హిందూపూర్ మునిసిపాలిటీకి బదిలీ అయ్యారు.

బాధ్యతలుస్వీకరిస్తున్న బి.శ్రీనివాసులు

ఎన్నికల ప్రక్రియకు సహకారం అవసరం

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

త్వరలో నిర్వహించనున్న లోక్ సభ, శాసన సభ సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా జరగడానికి రాజకీయ పక్షాల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబరు నందు జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 పురోగతిపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రారంభించిన ఈ ఓటర్ల సవరణ ప్రక్రియలో అన్ని రాజకీయ పక్షాలు తమ సహకారం, జాబితా లోని లోపాలను గుర్తించినట్లయితే జిల్లా యంత్రాంగ దృష్టికి తెచ్చి తగు పరిష్కార మార్గాలు కోరాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు అంచలంచెలుగా ఏర్పడేందుకు ఓటే వజ్రాయుధమన్నారు. అటువంటి హక్కును వయోజనులు కల్పించ చడంలో అందరూ సహకరించాలని ఆయన కోరారు. అందరికీ ఓటు హక్కు ఉందని చెప్పే రాజ్యాంగం, ప్రతి ప్రాదేశిక నియోజకవర్గానికి ఒకే సాధారణ ఓటర్ జాబితా ఉండాలని నిర్దేశిస్తుందన్నారు. 18 సంవత్స రాలు వయసు నిండగానే ఎన్నికల్లో పాల్గొనే అవకాశం కల్పించేందుకు ఓటు హక్కు ఇవ్వడం జరుగుతోందన్నారు. వయోజన ఓటు హక్కు భారత స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో ఒక నినాదం ఆశయమని రిజిస్టర్ అయిన ఓటర్ గా ఉండే హక్కును రాజ్యాంగం కల్పిస్తే, రిజిస్టర్ చేసుకొనే హక్కును చట్టబద్ధం చేసింది ప్రజా ప్రాతినిధ్య చట్టమన్నారు. మరణించిన వారు ఓట్లను తొలగింపునకు సంబంధించి మరణ ధ్రువ పత్రం, నోటీసులు ద్వారా ఎన్నికల సంఘం నిబంధన మేరకు తొలగించడం జరుగుతోందన్నారు. తప్పుడు డోర్ నెంబర్ల మార్పు చేయడం జరుగుతోందన్నారు. ముమ్మిడివరం, మండపేట, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు ఓటర్ నమోదు అధికారులు బదిలీల మూలంగా అధికారులు మారడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి తరఫున సంసాని నాని, భారతీయ జనతా పార్టీ తరఫున దూరి రాజేష్, టిడిపి తరఫున అల్లాడి స్వామి నాయుడు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున వడ్డి నాగేశ్వరరావు, సిపిఎం తరఫున కారెం వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నకలెక్టర్ హిమాన్షు శుక్లా

సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు

కేంద్ర బడ్జెట్‌లో 'ఉపాధి హామీ'కి తీవ్ర నష్టం

సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అమలాపురం

ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్లో ఉపాధిహామీ చట్టానికి కేవలం రూ. 86వేల కోట్లు మాత్రమే కేటాయించి 12 కోట్ల మంది ఉపాధి ద్వారా లబ్ధి పొందుతున్న గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం చేకూర్చిందని సిపిఎం జిల్లా కన్వీనర్ కా రెం వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఉపాధి హామీ చట్టానికి రూ. 2లక్షల కోట్లకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.47.66 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్లో నూటికి 22 శాతం మంది ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్న పేదలకు కేవలం 1.8శాతం మాత్రమే కేటాయించిందన్నారు.. ఇప్పటికే గత ఆర్థిక సంవత్సరంలో చేసిన పనులకే దేశ వ్యాప్తంగా సుమారు రూ.17వేల కోట్ల దాక బకాయిలు ఉన్నాయన్నారు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే సుమారు రూ.600 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయన్నారు. పాత బకాయిలు పోగా మిగిలనది కేవలం రూ.66 వేల కోట్లు మాత్రమే. ఇందులో కూడా మెటీరియల్ వర్కు పోగా కూలీలకు మిగిలేది గుండుసున్నే అని అన్నారు. 12 కోట్ల కుటుంబాలకు 100 రోజుల చొప్పున ఉపాధి కల్పించాలంటే సుమారు రూ.3లక్షల కోట్లు అవసరం అవుతుందన్నారు. అవసరానికి తగిన నిధుల్లో ప్రభుత్వం కేటాయించినది 25శాతం మించి లేదన్నారు. దీనిని బట్టి రానున్న కాలంలో ఉపాధిహామీకి తగినన్ని నిధులు లేక తిరిగి పేదలు వలస బాట పట్టక తప్పదన్నారు. ఒక పక్క 25 కోట్ల మంది పేదలను సంపన్నులుగా మార్చామని చెబుతూనే మరో పక్క 80 కోట్ల మంది పేదలకు తిండి గింజలు అందించామని చెప్పడం చూస్తే ఈ దేశంలో పేదరికం ఎంత భయంకరంగా ఉందో సీతారామన్ చెప్పాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలు కూలీల కొచ్చిన నిధులను మెటీరియల్ కాంపోనెంటుకు తరలించి కూలీల కడుపు కొడుతున్నాయన్నారు. ఒక్క కేరళ రాష్ట్రంలో మాత్రమే ఉపాధిహామీకి ప్రత్యేక నిధులు కేటాయించి కూలీలకు 100 రోజులు పని కల్పించడంతో పాటు పట్టణాలకు అమలు చేసి మోడల్ రాష్ట్రంగా నిలిచింది.కాబట్టి కేంద్ర బడ్జెట్లో ఉపాధిహామీకి రూ.2లక్షల కోట్లకు పెంచి, పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన

ప్రజాశక్తి-అమలాపురం

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సిఎం జగన్ పాలిస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలో యేంట్రుకోన గ్రామం వద్ద తాడికోన బ్రిడ్జి నుంచి ఊల్లంగి వారి పేట వరకు ఎపిఆర్ఆర్‌పి నిధులైన రూ.ఒక కోటి నలభై నాలుగు లక్షల అంచనాతో నిర్మించిన ఆర్ అండ్ బి బిటి రోడ్డును మంత్రి విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ ప్రారంభించారు. అదే విధంగా యేంట్రుకోన గ్రామంలో నరేగా గడప..గడపకూ మన ప్రభుత్వం నిధులైన సుమారు రూ.26 లక్షల 94 వేల అంచనాతో నిర్మించిన ఆర్‌బికెను వారు ప్రారంభించారు. అదేవిధంగా భారత్ నిర్మాణ సేవా కేంద్రంలో భాగంగా నరేగా వైద్య ఆరోగ్యశాఖ నిధులైన రూ.25 లక్షల 80 వేల అంచనా వ్యయం తో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని వారు ప్రారంభించారు. అదే గ్రామంలో నూతన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి వారు శంకు స్థాపన భూమి పూజ చేశారు. కోడూరుపాడు గ్రామం వద్ద కోడూరుపాడు -గుబ్బల వారి పాలెం వరకు ఎంపీ ల్యాడ్స్ నిధులైన సుమారు రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని అభివద్ధి పనులు నేడు సిఎం జగన్ పరిపాలనలో జరుగుతూ గ్రామాల రూపురేఖలు మారుతున్నాయన్నారు. ఒక విజన్ ఉన్న నాయకుడిగా సిఎం జగన్ అభివద్ధి ప్రదాతగా సంక్షేమ సారథిగా గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టారని అన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా గ్రామ సచివాలయాలు వ్యవస్థను, ప్రజారోగ్య భద్రతను దష్టిలో ఉంచుకొని వైయస్సార్ హెల్త్ క్లినిక్లు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానాలను క్షేత్రస్థాయిలో అమలుపరిచి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా ముందడుగు వేశారన్నారు. రైతు సంక్షేమమే పరమావధిగా వారి వ్యవసాయ అవసరాలను తీర్చే కేంద్రంగా రైతు భరోసా కేంద్రాలను నిర్మించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ సిఎం జగన్ మానస పుత్రిక గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థని గాంధీజీ ఆశయాలను అంబేద్కర్ ఆలోచనలను మిళితం చేసి ఈ వ్యవస్థను ఎంతో గొప్పగా తీర్చిదిద్దారనిఅన్నారు ప్రతి గ్రామము ఒక కలెక్టరేట్ గా ఉండే విధంగా పరిపాలన వ్యవస్థలను ప్రజలకు చేరవ చేస్తూ సుపరిపాలనను అందించేందుకు సంకల్పించారన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దంగేటి దొమణి రుద్ర పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్ తదితరులు

రైల్వే బడ్జెట్‌లో కేటాయింపులపై హర్షం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

2024-25 కేంద్ర రైల్వే బడ్జెట్ లో కోటిపల్లి-నర్సాపురం రైల్వే లైన్ నిర్మాణానికి రూ.300 కోట్లు, కాకినాడ-కోటిపల్లి ట్రాక్ పునరద్ధరణ పనులకు రూ.10 కోట్లు కేటాయింపులు చేయడం పట్ల కోనసీమ జెఎసి కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది. శుక్రవారం ఈ మేరకు అమలాపురం స్థానిక చిన్నవంతేన వద్ద సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వి.ఎస్.దివాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో వక్తలు కేంద్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలయజేశారు. కన్వీనర్ బండారు రామమోహన్‌రావు మాట్లాడుతూ నిర్మాణపు పనులు త్వరితగతిన జరగడానికి ఈ నిధులు దోహదపడతాయని పేర్కొన్నారు. 2015 సంవత్సరము నుంచి వరసగా ప్రతి రైల్వే బడ్జెట్ లో కోనసీమ రైల్వే ప్రాజెక్ట్ కు నిధులు కేటాయింపులు జరగడం పట్ల సమావేశం సంతప్తిని వెలిబుచ్చింది. ఈ నిధులు కేటాయింపు కు చొరవ తీసుకున్న ప్రధానమంత్రి మోడీ, రైల్వే మంత్రి వైష్ణవ్, రామ మాధవ్, అమలాపురం ఎంపీ చింతా అనురాధకు కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో కోకన్వీనర్ మంత్రిప్రగడ వేణుగోపాల్, డా.రాయుడు శ్రీ రామచంద్రమూర్తి, పమ్మి నాగేశ్వరావు, ముత్యాల శరత్ బాబు, ఉండ్రు బాబ్జీ, కరాటం ప్రవీణ్, వరసాల సత్యనారాయణ, కరాటం సూరిబాబు, అబ్బిరెడ్డి సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెఎసి చైర్మన్ దివాకర్

అప్పనపల్లి బాలబాలాజీ స్వామి హుండీల లెక్కింపు

బాలబాలాజీ స్వామి హుండీల ఆదాయం రూ.35.76లక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి హుండీలను జిల్లా తనిఖీదార్ జె.రామ లింగేశ్వరరావు పర్యవేక్షణలో శుక్రవారం లెక్కించారు. 64 రోజులకు రూ.34,73,639, అన్నదానము హుండీల ద్వారా రూ.1,03, 013 కాగా మొత్తం రూ.35,76, 52 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. 14గ్రాములు బంగారం, 143గ్రాములు వెండి వచిందన్నారు. లెక్కింపులో ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, పిఎసిఎస్ ఛైర్మన్ జి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తాపీమేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-రామచంద్రపురం

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టిడిపి ఇంచార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. ఆయన ప్రతినెలా జరిగే తాపీ మేస్త్రీల సంఘ సమావేశంలో భాగంగా శుక్రవారం తాపీమేస్త్రీ ల సమస్యలపై వారితో మాట్లాడారు. పట్టణం లోని తాపీమేస్త్రీలు రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమికి మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. జనసేన, టిడిపి నాయకులతో తాపీమేస్త్రీల సంఘం నాయకులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి
- ముమ్మిడివరంలో అంగన్‌వాడీల విజయోత్సవ సభ

ప్రజాశకి-ముమ్మిడివరం

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారమవుతాయనిఅంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సహాయకుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక శ్రీ కష్ణ దేవరాయ కాపు కమ్యూనిటీ హాలు నందు శుక్రవారం ముమ్మిడివరం అంగన్ వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఎస్.దుర్గా మహేశ్వరి అధ్యక్షతన అంగన్ వాడీ కార్యకర్తలు మరియు సహాయకుల విజయోత్సవ సభ జరిగింది.ఈ సభకు కృష్ణవేణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్ వాడి లు కార్మిక సంఘం సిఐటియు నాయకత్వంలో సుమారు 42 రోజుల సుదీర్ఘ పోరాటం చేసి విజయం సాధించడం, భవిష్యత్ పోరాటాలకు దిక్సుచిగా పేర్కొన్నారు. ఒక పక్క ప్రభుత్వం ఎన్నో అవాంతరాలు, ఆంక్షలు, నిర్బంధాలు విధించినా మొక్కవోని దీక్షతో బలమైన సిఐటియు సారథ్యంలో 11 డిమాండ్ల పై పోరాటం చేయడమే కాకుండా,పోరాట ఫలితంగా ప్రభుత్వం దిగి వచ్చి 10 డిమాండ్లను జిఒలతో సహా అంగీకరించడం అంగన్ వాడీల ఐక్య పోరాటానికి నిదర్శనమన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్ లో సమస్యల పరిష్కారానికి మరిన్ని పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. మరో ముఖ్య అతిథి సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ అంగన్ వాడీల సుదీర్ఘ సమ్మె కాలంలో 13 మంది అంగన్ వాడీలు అమరులైయ్యారని వారికి సభలో 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను అమలు చేయాలని లేని పక్షంలో పోరాటాలే శరణ్యం అని పునరుద్ఘాటించారు. అంతే కాకుండా అంగన్ వాడీలకు ఇచ్చిన హామీలను మినిట్స్ రూపంలో ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించడం అంగన్ వాడీల విజయంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముందు 5 కేజీల విజయోత్సవ కేక్ ను కృష్ణవేణి, దుర్గాప్రసాద్ లు కట్ చేసి అంగన్ వాడీ లకు పంచారు. ప్రాజెక్ట్ కార్యదర్శి ఎం. జయలక్ష్మి మాట్లాడుతూ సమ్మె శిబిరం వద్ద జరిగిన కార్యక్రమాలను, ఉద్యమానికి అండగా నిలిచి సంపూర్ణ మద్దతు తెలిపిన సిఐటియు కార్మిక నాయకులకు సంఘీభావం తెలిపిన ప్రజా సంఘాల నాయకులకు, సిపిఎం నాయకులకు, అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు విత్తనాల రాంబాబు, విపర్తి మోహన్‌రావు, అంగన్ వాడీలు ఎస్.కనక దుర్గ, ఎం.విజయ రత్నకుమారి, జి.మంగయ్యమ్మ, కె.వెంకటలక్ష్మి, వి.తలుపులమ్మ, సుభాషిణి, రమాదేవి, అరుణకుమారి, ధనలక్ష్మి లతో పాటు 500 మంది అంగన్ వాడిలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల విజయోత్సవ సభలో మాట్లాడుతున్న కె.కృష్ణవేణి

దాతలు విరాళం ఇచ్చిన ఇత్తడి వస్తువులు

'పాళ్లమ్మ' ఆలయానికి రూ. 2.20 లక్షల విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

ఈదరాడలో పాళ్లమ్మ అమ్మవారి ఆలయానికి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిక్కం రాంబాబు కుమారులు డాక్టర్ సత్య సంజీవ్ (సంజీవ్ హోమియో కేర్), సురేంద్ర ఆలయ పున ర్నిర్మాణానికి శుక్రవారం భారీ విరాళం అంద జేశారు. రూ.ఒక లక్ష నగదుతో పాటు రూ.54 వేలు విలువ చేసే రెండు కంచు గంటలు, రూ.50 వేలు విలువ చేసే 3 ఆలయ శిఖరాలు, అన్న సమారాధనకు బియ్యం అన్ని కలిపి వాటి విలువ రూ. 2.20లక్షలు ఉంటు ందని దాతలు తెలిపారు. దాతలను ఆలయ కమిటీ, గ్రామస్తులు అభినందించారు.



ట్యాబ్‌లతో భవిత విద్యార్థులు

భవిత విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు సాంకేతికత ను అందిపుచ్చుకుని లక్ష్యాలను చేరుకోవాలని మండల విద్యాశాఖాధికారి బి రమణ శ్రీ సూచించారు. స్థానిక భవిత కేంద్రం నందు ప్రత్యేక అవసరాలు కలిగిన 11 మంది విద్యార్థులకు జిల్లా సమగ్ర శిక్ష సమకూర్చిన సుమారు 38 వేల విలువ కలిగిన ట్యాబ్ లను ఎంఇఒ రమణ శ్రీ చేతులు మీదుగా శుక్రవారం అందజేశారు. సంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు వెత్స నాగేశ్వరరావు కుమార్తె డా.ప్రణీత ఆర్థిక సాయంతో సమకూర్చిన బోజనాలు విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఎంఇఒ -2 ఆర్.ఉదయ్ భాస్కర్, సిఆర్‌పిలు, భవితా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహాశీల్దార్లకు ఘన సత్కారం

ప్రజాశక్తి-యంత్రాంగం

సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో పలుమండలాలలోని తహాశీల్దార్లు బదిలీ అయ్యారు. వారిని శుక్రవారం పలువురు ఘనంగా సత్కరించారు. **ఆలమూరు** తాహాశీల్దార్ శెట్టి మండలానికి చేసిన సేవలు ఎనలేనివని బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సంఘం మండల శాఖ అధ్యక్షులు బొంతు లోకేష్ అధ్యక్షతన బదిలీ అయిన తహాశీల్దార్ ఐపి.శెట్టిని సత్కరించారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న తహాశీల్దార్ ఐపి.శెట్టిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో మండల శాఖ గౌరవ అధ్యక్షులు కె.రాజశేఖర్, సంఘ సభ్యులు వైవి రమణ, వంశీకృష్ణ, దుర్గాప్రసాద్, అమ్మాజీ, ప్రసాద్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **మండపేట** ఎన్నికల బదిలీల్లో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లాకు వెళుతున్న మండపేట తహాశీల్దార్ తంగేళ్ల రాజరాజేశ్వరరావును రెవెన్యూ ఉద్యోగులు ఘనంగా సత్కరించి మెమెంటోను బహూకరించారు. పలువురు మాట్లాడుతూ కరోనా సమయంలోను తహాశీల్దార్ అత్యుత్తమ సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిటి.మెహర్ బాబా, ఆర్ఐ గౌరీ దేవి, జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, సర్వేయర్ తోట కొండలరావు, రీ సర్వే డిటి సంధ్య సీనియర్ అసిస్టెంట్ మేకా శ్రీను తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మామిడికుదురు నూతన తహశీల్దార్‌గా ఎం.మెరికమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు ఆర్‌డిఒ కార్యాలయంలో తహశీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన మెరికమ్మ కు రెవెన్యూ ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. ఇంతవరకు ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన రియాజ్ హుస్సేన్ ఎన్‌టిఆర్ జిల్లాకు బదిలీ అయ్యారు.

మండపేట తహాశీల్దార్ రాజరాజేశ్వరరావు మెమెంటో అందజేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

ఆలమూరు తహాశీల్దార్ ఐపి.శెట్టిని సత్కరిస్తున్న బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం

ఆర్‌బికెల ద్వారా రైతులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-మామిడికుదురు

రైతులకు మౌలిక సదు పాయాలు అందు బాటులో ఉండాలని లక్ష్యంతో వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో ఆర్‌బికెలను ఏర్పాటు చేసిందని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. పి.గన్న వరం మండలం కె. ఏనుగుపల్లిలో శుక్రవారం సర్పంచ్ తోలేటి బంగారు నాయుడు ఆధ్వర్యంలో రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్‌బికె భవనాన్ని, రూ.20.80 లక్షల వ్యయం తో నిర్మించిన వెల్ నెస్ సెంటర్ భవనాలను ఎంఎల్ఎ, జెడ్‌పి ఛైర్మన్లు ప్రారంభించారు. కార్యక్రమంలో నక్కా వెంకటే శ్వరరావు, అడ్డగళ్ల సాయిరాం, వ్యవసాయ శాఖ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు, ఇన్చార్జ్ విప్పర్తి

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రెండో విడతగా జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. శిబిరాల్లో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. **రామచంద్రపురం** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల పాలిట వరమని ఎంపిపి అంబటి భవాని అన్నారు. నరసరావుపేట సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండవ విడతగా గ్రామంలో జరుగుతుందని ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు మీ ఊర్లో మీకు వైద్య పరీక్షలు , రక్త పరీక్షలు నిర్వహించి మీకు చికిత్స అందించి ఉచితంగా మందులు అందిస్తారని వివరించారు. ఆరోగ్య సురక్ష మొదటి విడతలో పరీక్ష చేయించుకున్న వారికి కళ్ళజోడులను పంపిణీ చేశారు 405 మందికి చికిత్స అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య, బి.సౌమ్య, డాక్టర్ జి.సుశీల వైద్య సేవలు అందించారు.కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్‌వి. రామచంద్ర మూర్తి, సెలెట్ రాజు, జి.కమల్ శేషు, డివిజనల్ సూపర్వైజర్, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీటీసీ సచివాలయ సిబ్బంది , వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** కపిలేశ్వరపురం గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ ప్రారంభించారు. డాక్టర్ జి.శ్రావణి, డా.ఎన్.అభిలాష్, డాక్టర్ జివి.గీతాంజలి, ఎస్.సత్యనారాయణ తదితరులు 392 మంది రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఇఒ జె.మల్లికార్జునుడు, సచివాలయం సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు. **మామిడికుదురు** మాకనపాలెం లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ మద్దాల బాబురావు ప్రారంభించారు. లూటుకుర్రు పిహెచ్‌సి వైద్యాధికారి డివి.సత్యం ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించారు. ఎం పి పి కుసుమ వనజ కుమారి తదితరులు పర్యవేక్షించారు. **ఉప్పలగుప్తం** గొల్లవిల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ అధ్యక్షతన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పి హెచ్ సి వైద్యాధికారి ఎల్.నాగార్జునతోపాటు పలు విభాగాల వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు , ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ, ఇ ఒ పి ఆర్ డి కెఎస్.గౌరి కుమారి, ఎఎంసి డైరెక్టర్ చప్పిడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం మండలం నరసరావుపేటలో మందుల కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపిపి అంబటి భవాని

ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లిలో ఆరోగ్య సురక్ష శిబిరంలో పాల్గొన్న జెడ్‌పిటిసి సభ్యుడు సంపదరావు, సర్పంచ్ శ్రీదుర్గ

నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీ బోస్

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని కృత్తి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎంపీ నిధులు రూ.40 లక్షలతో క్రీడా భవనాన్ని నిర్మిస్తున్నారు. దీనిని శుక్రవారం రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పరిశీలించారు. అదేవిధంగా గుడా నిధులు రూ.20లక్షలతో డిజిటల్ లైబ్రరీ నిర్మిస్తున్నారు. ఈ పనులను శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం ఆయన నాడు-నేడు పనులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెన్నేటి సుందర రామ కుమార్, కె.బంగారు బాబు, కళాశాల అధ్యాపకులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెసి.సత్యలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో సంవత్సరం జైలు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

దొంగతనం కేసులో ఒక వ్యక్తికి కోర్టు సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు కొత్తపల్లి ఎస్‌ఐ స్వామి నాయుడు శుక్రవారం తెలిపారు. శ్రీరాంపురంలో గతంలో దుర్గమ్మ ఆలయంలో ఆభరణాలు చోరీ కేసులో అప్పటి ఎస్‌ఐ రామలింగేశ్వర రావు విచారణ చేపట్టి ముద్దాయి రవి ప్రసాద్‌ను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో పిఠాపురం కోర్ట్ మెజిస్ట్రేట్ ఎం.సుధారాణి రవికి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

జెసి ప్రవీణ్ ఆదిత్యకు అభినందన

ప్రజాశక్తి-కాకినాడ

జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ ఆదిత్యను కాకినాడ పౌర సంక్షేమ సంఘం అభినందనలు తెలిపింది. ప్రవీణ్ గతంలో రంపచోడవరం ఐటిడిఎ అధికారిగా పోలవరం ప్రాజెక్ట్ అధికారిగా సమర్థవంతమైన అధికారిగా పని చేశారని, ఆయన జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా రావడం అభినందనీయమన్నారు. పలు సమస్యలపై ఆయనకు పౌరసంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు వినతిపత్రం అందించారు.

బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో కాకినాడ జిల్లాకు నియమితులైన అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పలువురు జిల్లా అధికారులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒలను కలిశారు. జిల్లా కలెక్టర్‌ను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు, జెడ్‌పి సిఇఒ ఎ.శ్రీరామ చంద్రమూర్తి, కుడా విసి పి.కృష్ణమూర్తి కెఎస్ఇజెడ్ డిప్యూటీ కలెక్టర్ కెవి.రామలక్ష్మి కలిశారు.

హెల్మెట్, సీట్ బెల్టు లేకుంటే ఫైన్

ప్రజాశక్తి-కాకినాడ

రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం నుంచి హెల్మెట్, సీటు బెల్టు ధరించకుండా వాహనాలు నడిపేవారికి రూ.వెయ్యి అపరాధ రుసుం విధిస్తామని జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎ.మోహన్ తెలిపారు. ప్రత్యేక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న హరీష్

ముగిసిన పురోహితుల క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పది రోజులుగా నిర్వహిస్తున్న పురోహిత క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ఫైనల్ పోటీలు నిర్వహించారు. టోర్నమెంట్ లో సుమారు 20 జట్లు పోటీ పడగా ఫైనల్ కు రెండు జట్లు చేరుకున్నాయి శుక్రవారం నిర్వహించిన ఫైనల్ లో గెలుపొందిన జట్టుకు ట్రోఫీని అమలాపురం పార్లమెంటు టిడిపి ఇన్చార్జి గంటి హరీష్ మాధూర్ చేతుల మీదుగా అందజేశారు. నిర్వాహకులు ఉపద్రష్ట విక్రమాదిత్య, విజయ ఆదిత్య, ఉపద్రక్ష మహేంద్ర ఆదిత్య, కర్ర బాబి, గండికోట సాయి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షకార్యదర్శులు డి.శ్రీను రాజు,గూడాల ఫణి, అరిగెల బలరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్లు బహూకరించిన దాత వెంకటరమణ

కళాశాలకు కంప్యూటర్ల బహూకరణ

ప్రజాశక్తి-రామచంద్రాపురం

టిడిపి నాయకులు, ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ కాద వెంకటరమణ శుక్రవారం పామర్రు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు రూ 50 వేలు విలువైన కంప్యూటర్లు, ప్రింటర్ ఉపకరణాలను బహూకరించారు. సత్య చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆయన వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటుగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతన ఒరవడులతో విద్యనభ్యసించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమం లో కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపల్ అంజిబాబు, అధ్యాపకులు, పామర్రు, అమూజురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పంటలకు రుణ పరిమితి నిర్ధారణ

- జెసి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశం
- పాల్గొన్న బ్యాంకర్లు, జిల్లా స్థాయి అధికారులు

ప్రజాశక్తి-అమలాపురం

రాబోయే 2024-25 సంవత్సరానికి గాను కోనసీమ జిల్లా వ్యాప్తంగా సాగులో ఉన్న పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్సును జిల్లా యంత్రాంగం, బ్యాంకర్ల సమన్వయంతో నిర్ణయించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లు, జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ధారణ పై నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి టెక్నికల్ కమిటీ నిర్ణయాల మేరకు స్థానిక వ్యవసాయ పెట్టుబడులను వ్యవసాయ శాఖ ద్వారా ప్రతిపాదనలను క్రోడీకరించి బ్యాంకు రుణాల పరిమితులను నిర్ణయించామన్నారు. ఆ ప్రకారం జిల్లాలో రానున్న ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ పంట సాగుకు ఎకరాకు రూ.38 వేల నుంచి రూ.45 వేల వరకు, రబీ సీజన్లో రూ.42 వేల నుంచి రూ.49 వేల వరకు పంట రుణాలు నిర్ణయించామన్నారు. అదేవిధంగా మొక్కజొన్న పంట సాగుకు రబీ సీజన్లో రూ.33 వేల నుంచి రూ.38వేల వరకు, పప్పుధాన్యాల పంటల సాగుకు రూ.17 వేల నుంచి రూ.20 వేల వరకు, వేరుశనగ పంట సాగుకు రూ.24 వేల నుంచి రూ.32 వేల వరకు పంట రుణాలను నిర్ణయించామన్నారు. మిరప పంట సాగుకు రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు, అరటి సాగుకు రూ.75 వేల నుంచి రూ.85 వేల వరకు, బ్యాంకులు పెట్టుబడి రుణా న్ని అందించే విధంగా నిర్ణయించా మన్నారు. అరటి టిష్యూ కల్చర్ సాగుకు రూ.90 వేల నుంచి రూ.ఒక లక్ష వరకు పెట్టుబడి రుణంగా నిర్ధారించమ న్నారు. జామ, బొప్పాయి పంటల సాగుకు రూ.35 వేల నుంచి రూ.40 వేల వరకు, కొబ్బరి సాగుకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు రుణాలను నిర్ధారించామన్నారు. కొబ్బరిలో అంతర పంటలైన కోకో సాగుకు రూ.75 వేల నుండి రూ.95,000 వరకు నిర్ణయించామన్నారు. కూరగాయల సాగుకు రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు నిర్ణయించినట్లు తెలిపారు ఆకుకూరల సాగుకు రూ.1,20,000 నుండి రూ.1,30,000 వరకు రుణ పరపతిని నిర్ణయించామన్నారు. పూల సాగుకు నర్సరీలు సాగుకు పెరుగుతున్న పెట్టుబడి ధరలకు అనుగుణంగా రుణ పరపతిని నిర్ణయించామన్నారు.. అదేవిధంగా పశుసంవర్ధక శాఖ ద్వారా ఆవులు గేదెలు పౌల్ట్రీ యూనిట్లు స్థాపన కొరకు పెట్టుబడి రుణాలను బ్యాంకర్లు అధికారుల సమన్వయంతో నిర్ణయించామన్నా రు. మత్స్య సాగుకు పెట్టుబడి రుణాలను కమిటీ నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఇఒ ఆర్‌వి. నరసింహారావు, ఎల్‌డిఎంకె శ్యాంబాబు, డిజిఒ శ్రీధర్ చౌదరి, రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఉద్యాన అధికారి బివి.రమణ, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, నాబార్డ్ డిజిఎం స్వామి నాయుడు, పశుసంవర్ధక శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రెడ్డి వివిధ శాఖల సిబ్బంది బ్యాంకర్లు పాల్గొన్నారు.

బ్యాంక్ అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్

పంట నమోదు నిర్ణీత సమయంలో పూర్తిచేయాలి

అయినవిల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ శుక్రవారం అయినవిల్లి మండలం లోని వివిధ గ్రామాలలో జరుగుతున్న పంట నమోదును, రికార్డులను ఆకస్మికంగా వచ్చి పరిశీలించారు. ఈనెల 15వ తేదీలోపు నమోదును పూర్తి చేయవలసినదిగా మండల వ్యవసాయ అధికారికి జెసి సూచించారు. ఆమె వెంట అయినవిల్లి జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కాకిలేటి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి యాద శోభ, విలేజ్ రెవెన్యూ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఒఎన్‌జిసి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో 13 గ్రామాల మత్స్యకారులకు ఒఎన్జిసి సంస్థ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం గిరియంపేట గ్రాంట్ రోడ్‌లో ఒఎన్‌జిసి గేట్ వద్ద మత్స్యకారుల మహా ధర్నాలో ఆయన మాట్లాడారు. పుదుచ్చేరి ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ఆధారంగా 5,462 మంది లబ్ధిదారులకు ప్రతి ఒక మత్స్యకారుడికి రూ.11,500 జమ చేయాలని డిమాండ్ చేశారు. 24 నెలలుగా నష్ట పరిహారం చెల్లించకుండా కథలు చెప్తున్నారని, లబ్ధిదారులకు వెంటనే పరి హారం అందజేయాలన్నారు. గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ కం పెనీని ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్ కంపెనీలో విలీనం జరి గిన తరువాత జిఎస్‌పిసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవలసిన బాధ్యత ఒఎన్‌జిసిపై ఉందని కానీ కంపెనీ నష్టాల్లో ఉందని కుంటిసాకులు చెప్పి తప్పించుకునేందుకు ఒఎన్‌జిసి ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. గతంలో తాను చేసిన పోరాటం వల్లనే ఆయిల్ కంపెనీలు దిగివచ్చి పరిహా రం ఇచ్చేందుకు హామీ ఇచ్చాయన్నారు. ఆయా గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.

పిఎసి సమావేశంలో ఎంఎల్‌ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో శుక్రవారం జరిగిన ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని దొమ్మేటిపేట ఇండస్ట్రియల్ కాలనీలో పాత ఇనుమును కరిగించే కనకదుర్గా ఐరెన్ కాస్టింగ్ ఫ్యాక్టరీ యాజమాన్యం విద్యుత్ వాడకంలో అక్రమాలకు పాల్పడటంతో ప్రభుత్వానికి సుమారు రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని ఎంఎల్‌ఎ పేర్కొన్నారు. యానాంలో జరిగిన ప్రజాపనులకు సంబంధించి ఆడిట్ జరిగిందని, దానిలో భాగంగా కనకదుర్గా ఐరెన్ కాస్టింగ్స్ ఫ్యాక్టరీ చేసిన విద్యుత్ అక్రమాల వల్ల ప్రభుత్వానికి కోట్లలో నష్టం వాటిల్లిందన్నారు. ప్రస్తుతం దానిని మూసివేసినప్పటికీ అప్పటికే ఆ సంస్థ రూ.కోట్లాది మేర విద్యుత్‌ను అక్రమ మార్గంలో వినియోగించిందన్నారు. సంబంధిత సంస్థపై కేసు నమోదు చేసినప్పటికి ఆ సంస్థ కోర్టు నుంచి స్టే తెచ్చుకోవడం వల్ల వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆడిట్ అధికారులు తెలిపారన్నారు.

ఎంపిడిఒలుగా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-యంత్రాంగం

సాధారణ బదిలీల్లో భాగంగా శుక్రవారం వివిధ మండలాలకు బదిలీపై వచ్చిన ఎంపిడిఒలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పలువురు పార్టీల నాయకులు నూతనంగా బాధ్యతలు స్వీరించిన ఎంపిడిఒలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్రేయపురం మండల అభివృద్ధి అధికారిగా ఎస్. వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కారానికి కషి చేస్తానన్నారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపిడిఒగా పనిచేసిన నాతి బుజ్జి పశ్చిమగోదావరి జిల్లా చాగల్లు మండలం బదిలీపై వెళ్లారు. **ఆలమూరు** గ్రామ సమస్యలపై ప్రత్యేక దష్టి సారించి వాటి పరిష్కారానిక కృషి చేస్తానని ఆలమూరు ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన ఎ.మేరీ రోజ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం నుంచి ఆలమూరుకు బదిలీ అయిన ఆమె ఎంపిడిగా నూతన బాధ్యతలు స్వీకరించారు. ఎంపిడిఒ రోజ్ మాట్లాడుతూ పారిశుధ్యం నిర్వహణతో పాటు తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. వైసిపి నాయకులు నెక్కంటి వెంకటరాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యుడు మెహర్ ప్రసాద్, కార్యదర్శి వి.వేణి తదితరులు ఎంపిడిఒను మర్యాదపరంగా కలుసుకున్నారు. **ముమ్మిడివరం** ఎంపిడిఒగా కె.వెంకట నరసింగరావు శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. సాధారణ ఎన్నికల దష్ట్యా జరుగుతున్న బదిలీల్లో భాగంగా అనకాపల్లి జిల్లా అనకాపల్లి ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒగా పని చేస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపిడిఒగా పని చేసిన జె.రాంబాబు బదిలీపై విశాఖ జిల్లాకు వెళ్ళారు ఎంపిడిఒ నరసింగరావును కార్యాలయ సూపరింటెండెంట్ ఎఎన్.శ్రీనివాస్, ఇఒపిఆర్‌డి, కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ కార్యదర్శులు పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలిపారు. **కాట్రేనికోన** ఎంపిడిఒగా కె.శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు. పశ్చిమగోదావరి జిల్లా కామవరపుకోట మండలంలో ఎంపిడిఒగా పని చేస్తూ బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎస్ వెంకటాచలం అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఇఒపిఆర్‌డి కె.కామేశ్వరరావు, ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు నూతన ఎంపిడిఒ శ్రీ దేవిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామాభివృద్ధిని విస్మరించిన 'వేదాంత'

మరోసారి ఆందోళన చేసిన ఎస్.యానాం గ్రామస్తులు, నిరుద్యోగ యువత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్.యానాంలో ఉన్న వేదాంత ఆయిల్ కంపెనీ గ్రామ అభివృద్ధిని విస్మరించి గ్రామ ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ శుక్రవారం నిరుద్యోగ యువత, గ్రామస్తులు మరోసారి ఆందోళన చేపట్టారు. ప్లాంటు గేటు వద్దకు వెళ్లే ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి కార్మికులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. 30 సంవత్సరాలుగా రూ.వేలకోట్లు తరలించుకుపోతూ అనేక రకాల కాలుష్యాన్ని విడుదల చేస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని, గ్రామస్తులకు న్యాయం చేయాలంటూ గత ఏడాది డిసెంబర్ 11న, ఈ ఏడాది జనవరి 6న ఆందోళన చేపట్టామన్నారు. ఆ సమయంలో సమస్యలు పరిష్కరిస్తామని ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు హామీ ఇచ్చారన్నారు. అయినా నేటికీ పరిష్కరించక పోవడంతో మరోమారు ఆందోళనకు దిగాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామా భివృద్ధికి విడుదల చేస్తున్న సి ఎస్ ఆర్ నిధులను వేరే ప్రాంతాలకు బదలాయిస్తూ గ్రామానికి అన్యాయం చేస్తున్నారన్నారు. కాలుష్యం వలన కనీసం రక్షిత తాగునీరు లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో అనేకమందికి ఇప్పటికీ అంతు పట్టని రోగాల బారిన పడుతున్నారన్నారు. ఎన్నిసార్లు ఆందోళనలు చేపడుతున్నా వేదాంత కంపెనీ కనీసం స్పందించడం లేదన్నారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత మరచి ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అధికారులు వచ్చేంత వరకు ఆందోళనను విరమించేది లేదన్నారు. డిప్యూటీ తహశీల్దార్ సుబ్రహ్మణ్యం, ఆర్ఐ ఎంవి.రమణ, ఎస్ఐ కెఎం.జోషి ఆందోళనకారులకు నచ్చజెప్పినా ఆందోళన విరమించలేదు. ఆందోళనకారుల వద్దకు జెడ్‌పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావు వచ్చి చర్చలు జరిపారు.ఈనెల 13న సమస్య పరిష్కారానికి చర్చలు జరిపేందుకు అమలాపురం డిఎస్‌పి ఇచ్చిన హామీ పత్రాన్ని దళిత నేత ఇసుకపట్ల రఘుబాబు ఆందోళన కారుల వద్దకు తీసుకువచ్చి వివరించారు. దీనికి కూడా ఆందోళనకారులు ససిమేరా అన్నారు.రాత్ర యినా ఆందోళనను కొనసాగించారు. గ్రామానికి చెందిన ఎంపిటిసి సభ్యులు పెట్టా అప్పారావు, గ్రామ పెద్దలు జోగి రాజా, అయితాబత్తుల సూరిబాబు, బడుగు అబ్బులు,ఉలిశెట్టి దొరబాబు, పలచోళ్ళ పద్మనాభం, పెట్టా మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.యానాం రవ్వ ప్లాంట్ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

కేశవరంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని కేశవరం గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో రూ.లక్షలు గ్రావెల్ దోపిడీ జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే దోపిడీ చేసిన సొమ్మునంత రికవరీ చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండపేట ఎంఎల్‌ఎ వేగుళ్ల

అభివృద్ధిని విస్మరించిన వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి-ఆలమూరు

వైసిపి ప్రభుత్వం పాలనా రాహిత్యంతో అభివృద్ధిని విస్మరించడమే కాకుండా గ్రామాల్లో మౌలిక సదుపాయాలను సైతం నిర్వీర్యం చేసిందని నియోజకవర్గ టిడిపి యువనేత బండారు సంజీవ్ ఆరోపించారు. మండలంలోని మూలస్థానంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పర్యటిస్తుంటే గ్రామస్తులు అనేక సమస్యలు చెబుతున్నారని అన్నారు. కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేదని పంచాయతీ పరంగా చేయాల్సిన పనులు నిధుల మళ్లింపుతో తిష్ట వేసుకుని కూర్చున్నాయని వాపోతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారిస్తామని సంజీవ్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

సూర్య ప్రకాష్‌ని కలిసిన అద్దంపల్లి గ్రామస్తులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం అద్దంపల్లి గ్రామం నుంచి గ్రామస్తులు, వైసిపి కార్యకర్తలు ర్యాలీ గా వెళ్లి అల్లంపల్లి సూరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం వైసిపి కార్యాలయంలో పిల్లి సూర్యప్రకాష్‌ను మర్యాద పూర్వకంగాకలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ వచ్చిన ప్రతి సభ్యుడుని పేరు పేరునా అభినందించినందించారు. ఈ కార్యక్రమంలో అల్లంపల్లి సూరిబాబు, కాదా రామకృష్ణ, సలా పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట ఆర్‌డిఒ ముక్కంటి, తహశీల్దార్ కిషోర్ బాబుకు సత్కారం

సేవా పురస్కార గ్రహీతలకు సత్కారం

ప్రజాశక్తి-కొత్తపేట

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి సేవా పురస్కారాలు అందుకున్న కొత్తపేట ఆర్‌డిఒ ముక్కంటికి, తహశీల్దార్ జిడి.కిషోర్ బాబుకు కొత్తపేట మండల పరిషత్ లో శుక్రవారం ఘన సత్కారం చేశారు ఎంపిపి గంగాధర్ ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి, ప్రవీణ్ కుమార్, ఎంపిటిసి సభ్యులు ధూళి సూరిబాబు, పేపకాయల బ్రహ్మానందం, సర్పంచులు రెడ్డి చంటి, నెల్లి లక్ష్మీపతి మోడీ కుర్రు సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

హాస్టల్ విద్యార్థి బంధువులకు అప్పగింత

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ఇంటి మీద బెంగతో తన ఇంటికి వెళ్లిపోవాలని పిఠాపురం ఎస్‌సి వెల్ఫేర్ హాస్టల్ 9వ తరగతి విద్యార్థి చొక్కా జయరామ్ ట్రెయిన్‌లో దారి తప్పిపోగా రైల్వే పోలీసులు బంధువులకు అప్పగించారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో జయరామ్ ఇంటికి వెళ్లాలన్న ఉద్దేశంతో హాస్టల్ నుండి పారిపోయి విజయవాడ ట్రైన్ ఎక్కి వెళ్ళిపోయాడు. రైలులో టికెట్ కలెక్టర్‌కు అనుమానం వచ్చింది. ఆయన సామర్లకోట రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని సామర్లకోటలో దింపి రైల్వే పోలీసులు క్షేమంగా హాస్టల్ సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి అప్పగించారు.

గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కొత్తపేట

పదిహేనవ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి రూ. 24 లక్షల వ్యయంతో కొత్తపేటలో పలు శివారు గ్రామాల్లో సిసి రోడ్లు గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ బూసి జయలక్ష్మి శంకుస్థాపన చేశారు చినగూళ్ళ పాలెంలో రూ. 6 లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు, పెదగూళ్లపాలెంలో రూ.6 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు, రెడ్డప్ప వారి పేటలో రూ.నాలుగు లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు, రాణి వారి తోటలో రూ.నాలుగు లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు, ఏనుగు మహల్‌లో రూ.నాలుగు లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి శంకుస్థాపన జరిపారు. ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో పంచాయతీలకు అందిస్తే కొత్తపేటలో రోడ్లు డ్రైన్లు నిర్మాణానికి చర్యలు చేపడతామని సర్పంచ్ తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, ధర్నాల రామకష్ణ, దేవస్థాన ఛైర్మన్ బండారు సూర్య నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న కొత్తపేట సర్పంచ్ జయలక్ష్మి

ఆధార్ డేటాకు భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-కొత్తపేట

ఆధార్ డేటాకు భద్రత కల్పించాకే కులగణన కొనసాగించాలని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి. ముత్యాల బాబ్జి ప్రభుత్వాన్ని కోరారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కులగణన సర్వే లో భాగంగా బయోమెట్రిక్ విధానాన్ని పాటిస్తున్నారన్నారు. ఇటీవల పలువురు బ్యాంక్ ఖాతాల నుంచి నగదు మాయమవుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. కులగణన సర్వే సందర్భంగా తాము వేలిముద్రలు వేశామని, బయోమెట్రిక్ విధానం దుర్వినియోగమై ఖాతాలో సొమ్ము మాయమవుతోందని బాధితులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం ఇకనైనా నగదు మాయం సంఘటనలును తీవ్రంగా పరిగణించి, డేటాకు భద్రత కల్పించి తదుపరి కులగణన చేపట్టాలని కోరుతున్నామని అన్నారు.

ఇంటి దస్తావేజు పడిపోయినది

విశాఖపట్నం జిల్లా, పాండురంగపురంలో నివసిస్తున్న లేటు కోరా భాస్కరరావు గారి భార్య కోరా సత్యవతి అనే నాకు కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట గోలివారి వీధి, డోర్ నెంబర్ 9-2-13/1 ఇంటికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్: 21/1959, ది. 5-9-2023వ తేదీన సామర్లకోటలో మా ఇంటి నుండి జిరాక్స్ కోసం వెళుతుండగా మునిసిపల్ ఆఫీస్ సమీపంలో మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

కోరా సత్యవతి
W/o. భాస్కరరావు (లేటు)
C/o. కోరా సుబ్బారావు, డోర్ నెం. 9-2-13/1
గోలివారి వీధి, సామర్లకోట
కాకినాడ జిల్లా, సెల్: 7416691970

జర్నలిజం పట్ల ఆసక్తి, సామాజికస్పృహ ఉన్నాయా?
మీరు విన్నదీ కన్నదీ పది మందితో
పంచుకుందామనుకుంటున్నారా?

ప్రజాశక్తి

అయితే దరఖాస్తు పంపండి

దినపత్రికలో పనిచేసేందుకు
క్రింది తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను

- రాజమండ్రి సిటీ ◆ రాజమండ్రి కార్పొరేషన్ ◆ రాజమండ్రి క్రైం
- కోరుకొండ ◆ రంగంపేట ◆ కాకినాడ కార్పొరేషన్ ◆ కాకినాడ క్రైం
- కాకినాడ భానుగుడి ◆ పెద్దాపురం రూరల్ ◆ తుని ◆ తుని రూరల్
- తొండంగి ◆ ప్రత్తిపాడు ◆ గొల్లప్రోలు ◆ పి.గన్నవరం ◆ అల్లవరం
- రాయవరం ◆ కె.గంగవరం ◆ మలికిపురం ◆ సఖినేటిపల్లి ◆ అనపర్తి
- నిడదవోలు రూరల్

విలేకర్లకు అర్హత
ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజం పట్ల ఆసక్తి,
సమస్యల పట్ల అవగాహన

ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో
బయోడేటాను మెయిల్ చేయాలి
prajagodavari@gmail.com

ఇంటర్వ్యూ తేదీ
4.2.2024

సంప్రదించాల్సిన నెంబర్లు 92918 01804, 94900 99169

ఉద్యోగోన్నతులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-అమలాపురం

సాధారణ బదిలీల్లో భాగంగా అమలాపురంలో జరిగిన బదిలీలపై ఎన్నికల కమిషన్‌కు అమలాపురం పార్లమెంటు టిడిపి ఇన్చార్జ్ హరీష్ బాలయోగి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వివరాలు ఇవి.. ఎన్నికల ముందు వివిధ ప్రభుత్వ శాఖల్లో యథావిధిగా జరిగే సాధారణ బదిలీల్లో అధికార పార్టీ బంధు ప్రీతి బట్టబయలైంది. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ కు సమీప బంధువులకు ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ప్రాధాన్యతా పోస్టింగులు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై స్పందించిన హరీష్ బాలయోగి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం అమలాపురం ఆర్‌డిఒ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా ఉన్న జానిపల్లి స్వర్ణను ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ అమలాపురం తహశీల్దార్ కార్యాలయానికి బదిలీ చేశారని తెలిపారు. ఈమె మంత్రి విశ్వరూప్‌కు స్వయానా మేనకోడలని పేర్కొన్నారు. అలాగే ఉప్పలగుప్తం ఎస్ఐగా ఉన్న గొవడ వెంకటేశ్వరరావుకు సిఐ (సోషల్ మీడియా విభాగం)గా ఉద్యోగోన్నతి కల్పించి, అమలాపురం ఎస్‌పి కార్యాలయానికి బదిలీ చేశారని వివరించారు. వీరిద్దరూ భార్యభర్తలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఇటువంటి నియామకాల వల్ల పారదర్శకత లోపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల సంఘంతో పాటు ఉన్నతాధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

5 నుంచి పెన్షనర్ల రిలే దీక్షలు

ప్రజాశక్తి-కాకినాడ

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపిఆర్‌పిఎ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి నిరాహార దీక్షలు చేస్తున్నట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు తెలిపారు. శుక్రవారం యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

దేశంలో 75 లక్షల మంది ఇపిఎఫ్ పెన్షనర్లు, రాష్ట్రంలో నాలుగున్నర లక్షల మంది పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్థానిక ఎపిఎఫ్ఒ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామన్నారు. 35 లక్షల మందికి కనీస పెన్షన్ రూ.వెయ్యి కూడా పొందలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో సిహెచ్.సత్యనారాయణ రాజు, రాందాస్, ఎస్.సత్యనారాయణ, ఎంవి.రాఘవులు, వీరభద్రరావు, మోహన మురళి, బాబూరావు, విశ్వనాథ్, జోగా అప్పారావు, సత్యనారాయణ, పివి.రమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

NOTICE

IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE COURT : KAKINADA
I.A. 84/2023 in F.D.P. 330/2013 in O.S. 512/1993

Between :
MUMMIDI GANESH,
S/o. Nageswara Rao,
Aged 62 Years, Business,
Satya Prasanna Nagar, Kakinada.
...Petitioner / 3rd Respondent (2nd Plaintiff)
and
MUMMIDI ASHIK, S/o. Dharmayya,
Aged 33 Years, Student,
D.No. 2-46-26/269, Srividya Colony,
Kakinada (1st Petitioner) and Others
...Respondents

To,
B. Venkataramana,
S/o. Byra Satyavathi,
Aged 55 Years, D.No. 22-3-5,
Deepalavari Street, Kakinada.
(Respondent No. 31)

That as per the orders of the Hon'ble Court notice is hereby published that you shall appear before the Hon'ble Court on **29-02-2024** either in person or through your Advocate at **10-30 am on 29-02-2024** before the Hon'ble Court, If you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court.

BATCHU RAJESH
ADVOCATE
Kakinada. #25-6-37/A, Ganjamvari Street,
Dt:02-2-2024 KAKINADA. Cell: 9848945055

In the Court of the A.D.J.F.M. Judge, Peddapuram
O.S. 3/2024

Between:
Uppalapalli Naga Trindha Rao @ Trinadh, S/o. Ramachandra Rao, aged 42 years, Hindu, Cultivation, Door No. 9-34, Narayanapuram, Vadisaleru Village, Rangampeta Mandal, Peddapuram J.C.J., East Godavari District, Aadhra No. 714039875751.
...Plaintiff/ Petitioner
AND
1. Uppalapalli Ramachandra Rao, S/o. Appa Rao, aged 67 years, Cultivation, Hindu, Door No. 9-34, Ramalayam Opposite Street, Vadisaleru Village, Rangampeta Mandal, Peddapuram J.C.J., East Godavari District, Aadhar No. 251231070677.
2. Uppalapalli Srinivasa Rao, S/o. Ramachandra Rao, Hindu, Door No. 6-342, Near Co-Operative Bank, Rangampeta, Rangampeta Mandal.

పైన తెలిపిన నెంబరు O.S. 3/2024 కేసు పెద్దాపురం A.D.J.F.M. Court లో ఫైల్ చేయడం అయినది. దీనిపై ఏవిధమైన అభ్యంతరములు గాని, ఆక్షేపణలు ఉన్న ఎడల **ది. 06-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పైన తెలిపిన కోర్టులో స్వయంగా హాజరు కాగలవారు అని కోరుచున్నాము.

S.A.L.SARASWATHI
Advocate, Peddapuram